పి.వి.రమణ



# బయల్దేరిన బస్సు

‘ఢమ్మని ఆగిపోయింది బస్సు. అంతే ఒక్కసారి ఆశ్చర్యపోయారు కండక్టర్, డ్రైవర్లతో సహా. కండకర్, డ్రైవరు గబగబా దిగారు. ఎముకలు కొరికే చలిలో కిటికీ రెక్కలు మూసేసి వెచ్చగా కునికి పాట్లుపడుతున్నారు ప్యాసింజర్లు. ఒక్కసారిగా రెక్కలన్నీ తెరచుకున్నాయి. ప్యాసింజర్లు తలలు బైటపెట్టి చోద్యంగా కండక్టరు, డ్రైవర్లను చూడసాగారు. డ్రైవరు, కండక్టర్లు, నుదుట పట్టిన చమటను తుడుచుకొని, ఆకాశం వంక చూడసాగారు. ప్యాసింజర్లలో ఆదుర్దాఎక్కువయింది. “ఏమయిందీ ?” ఏమిటా డిఫెక్టు ?” “ఇప్పట్లో కదలదా ?” గాలిలేదా ? పంక్చర్ అయిందా ? ‘పెట్రోలు అయిపోయిందా ?’ వివిధ రకమైన ప్రశ్నలు కురిపించసాగారు- డ్రైవరుకు, కండెక్టర్‌కు ఏమీ పాలుపోలేదు. ఇహ బండి ఈ రాత్రికి కదలదని ఎలా చెప్పాలో తోచడం లేదు. మెల్లమెల్లగా పాసింజర్లు ఒక్కొక్కరే దిగసాగారు, “ఏమిటయ్యా, ఆలస్యం, ఏదైనా డిఫెక్టువుంటే త్వరగా బాగు చెయ్యరాదు !” డ్రైవర్ పైన విసుక్కున్నాడు. లేబర్ ఆఫీసర్. రేపుకోర్టుకు హాజరు కావలసింది; రేపే జడ్జిమెంట్ !” విసుక్కున్నాడు ఒక జరీ కండువ పెద్దమనిషి.

డ్రైవర్, కండక్టర్లు ఒకరి మొహంఒకరు చూసుకొని, ఇహ చెప్పక తప్పదని తేల్చుకున్నారు. కండక్టర్ నోటినుండి వెలువడిన మాటలు విని నిర్ఘాంత పోయారు అంతా ! అందర్నీ ఒక్కసారి నిరాశ ఆవహించింది. కండక్టర్ వారికి వుత్సాహం కలిగిస్తూ అన్నాడు హైదరాబాదు వెళ్ళే ఏ బస్సునైనా సరే ఆపి మిమ్మల్ని ఎక్కిస్తానని! ఆ మాటతో కాస్త వూపిరి పీల్చుకున్నారు జనం, జట్లు, జట్లుగా విడిపోయి బాతాఖానీ మొదలుపెట్టారు. కండక్టర్, డ్రైవరు బీడీలు వెలిగించి ఆలోచనలో పడ్డారు, ఆడవాళ్ళు పిల్లలతో బస్సులోనే వుండిపోయారు. మగవారు, ముసలివారు సైతం లోపల కూర్చోలేక బస్సు దిగి పచార్లు చేయసాగారు. అందరి కళ్ళూ రోడ్డు మీదకు చీకటిని చీల్చుకుంటూ చూస్తున్నాయి రాబోయే బస్సు కొరకు. కొందరు అనుభవజ్ఞులు, ఇదే అర్ధరాత్రి సమయంలో, పాతికేళ్ళ క్రితం శ్రీశైలం ప్రయాణంలో జరిగిన భయానక సంఘటనలు వెలిబుచ్చుతున్నారు. శ్రద్ధగా వింటున్నారు కొందరు. అయినా వారి కళ్ళు రోడ్డు మీదనే వున్నాయి ఇంతలో ఆశాజనకంగా, దూరంగా హెడ్‌లైట్సు కనబడ్డాయి. ‘అదుగో బస్సు ! అరిచారు కొందరు కాదు జీప్ అన్నారు కొందరు. అదిగో ఆ లైట్లును బట్టి నిర్ణయించొచ్చు. అదికారే. కొందరు స్వాభిప్రాయాలు వెలిబుచ్చారు. డ్రైవరు కండక్టరు కూడా క్రిందకు దిగి వచ్చారు బస్సేమోనని. అదిగో అంత పెద్ద శబ్దం వస్తుంటే, అది బస్సే. మరి కొంత మంది చెవులు రిక్కించి అన్నారు. కానీ అందరి మనస్సులో అది హైదరాబాదు వెళ్ళే బస్సు అయివుంటే బాగుంటుందని వుంది. మరీదగ్గర కొచ్చాక గాని గుర్తించలేక పోయారు అది లారీ అని. మరొక్కసారి అందర్నీ నిరాశ ఆవహించింది. ఒక పదినిముషాలు గడిచేక అందరికీ హుషారు కలిగిస్తూ హెడ్‌లైట్లు దూరంగా దర్శన మిచ్చాయి. ఆత్రంగా చూడసాగారు. ఈ దఫా ఎలాంటి వ్యాఖ్యానాలు! ఎవరూ చేయలేదు. నిశ్శబ్దంగా కళ్ళింతవి చేసుకొని చూడసాగారు. అంతదూరంలోనే “హైదరాబాదు” అన్న అక్షరాలు చదివి; అందరూ ఎగిరి గంతేశారు. కండక్టరు త్వరత్వరగా ముందుకెళ్ళి బస్సునాపాడు. బస్సు ఒక కుదుపుతో ఆగింది. ఆ కండక్టరుతో ఉర్దులో ఏమేమో పదినిముషాలు మాట్లాడితిరిగి వచ్చి, అందర్నీ బస్సులో ఎక్కమని చెప్పాడు అనడమే తడువుగా పిల్లా తల్లితో ఆ బస్సు చేరారు. ఆ బస్సు కండక్టరు తలుపు వద్ద నుంచొని అందరి టిక్కెట్లు పరిశీలించి లోపల ప్రవేశ పెడుతున్నాడు. మొత్తానికి ఈ బస్సు

లోని జనంలో మూడొంతులు వేరే బస్సులో చోటు చేసుకున్నారు. ఇంతలో కండక్టర్ 'ఫుల్' అని ఒక్క అరుపు అరిచి డోరుమూసే శాడు. ఇహ మిగిలివుంది అయిదారు గురు మాత్రమే. ఈ కండక్టర్ వాళ్ళను కూడాతీసు కొనమని రిక్వెస్టు చేశాడు "ఆరేక్యాచాల్ హైజీ చెక్కింగ్ హై మమేక్యా ?" అంటూ రైట్ చెప్పాడు. బస్సుముందుకు సాగిపోయింది ఈ అయిదుమంది మాత్రం బిక్కచచ్చి నిలబడి పోయారు. కండక్టర్ వారి వైపు జాలిగా చూసి "సరిపోలేదు ఇంకొక బండిలో మీరు వెళ్ళిపోవచ్చు. కాని కొంచెం లేటవ్వొచ్చు." అని వెనుదిరిగాడు. వారు కూడా చేసేది లేక వెనక్కుమళ్ళారు. వాళ్ళలో ఇద్దరు మగవాళ్ళు మిగతా ముగ్గురు ఆడవాళ్ళు. ఒకతనికి పాతి కేళ్ళుండవచ్చు ఎర్రని ఛాయ. వుంగరాల వెంట్రుకలు. టెరికాట్ ప్యాంటు షర్టు ఇన్‌షర్టు చేశాడు. అందంగానే వున్నాడు. కానీ అతని మనస్సు మనస్సులో లేనట్లుంది. ఇంకొకాయన వయసు షుమారు నలభై వుండొచ్చు నాలుగు వేళ్ళకు, నాలుగు రాళ్ళుపొదిగిన వుంగరాలున్నాయి. అతన్ని చూడగానే బాగా వున్నవాడనిపిస్తుంది. అతని భార్య, ఆమె వయసు షుమారు ముప్పైవుండొచ్చు. కానీ చూడానికి ఆయనకంటే పెద్దదిగా కనిపిస్తుంది. వారికొద్ది దూరంలో ఒక నలభైఏళ్ళ వయసు కలిగినామె హుందాగా నడుస్తుంది. ఆమె బాగా చదువుకున్నదిలా కన్పిస్తుంది. ఆమె ప్రక్కనే ఒక ఇరవైయేళ్ళ యువతి సూట్‌కేస్ పట్టుకొని వస్తున్నది. ఒకచేతిలో రిస్టువాచి, ఒకచేతికి ఒకే ఒక్క బంగారుగాజు ధరించింది- కాళ్ళకు బూటుంది, మనిషినాజూకుగా వుంది, అందగత్తె అని వెంటనే చెప్పే యొచ్చు. అందరూ వుసూరు మంటూ మళ్ళా బస్సెక్కారు, గంటగడిచినా ఒక్క బస్సూ అటురాలేదు కండక్టరు, డ్రైవరూ సీటుమీదనే కునికి పాట్లు పడుతున్నారు, వుంగరాలాయన ఆయన భార్యా, నలభై ఏళ్ళ విద్యావతి నిద్రలోకి జారుకున్నారు. ఇహ నిద్రకు కరువైన వారు ఇద్దరు మాత్రమే యువకుడు సీటుకుజారగిలబడి ఆలోచిస్తున్నాడు, అతడి పెదవుల మధ్య సిగరెట్ కాలుతోంది. ఆ యువతికూడా కిటికిలో గుండా చూస్తూ కూర్చుంది! కాని ఆమె చూపులు శూన్యంలోకి వెతుకుతున్నాయి. ఇంతలో దూరంగా కాంతి పసిగట్టి సీట్లోంచి లేచాడు యువకుడు దూరంగా కాంతిని చూసి

---

● మొక్కల పెంపకాన్ని గురించి మా పొరిగింటి పుష్పలతగారిని సలహా అడగడానికి వెళ్ళాను. ఆవిడకు పెద్దతోట వుంది. ఆవిడగారి తోటలోకి వెళ్ళేసరికి ఎవరితోనో ఆవిడ మాట్లాడుతుండటం వల్ల ఆగి, అక్కడే నిలబడిపోయాను.

"నన్ను క్షమించు. నిన్న.... నిన్ను అనవసరంగా కోప్పడ్డాను. ఎదగవలసిన నువ్వు అలా వుండిపోవడం చూసి బాధపడి అలా అన్నాను క్షమించు."

ఆమె ఎవరితోనో మాట్లాడుతున్నప్పుడు మధ్యలోవెళ్ళి ఆటంకపరచటం ఎందుకని వెళ్ళిపోయి, ఆ తర్వాత కలుసుకున్నాను.

"ఇందాక మీరెవరితోనో మాట్లాడుతున్నందున వెళ్ళిపోయాను" అన్నాను.

"ఎవరితోనో కాదు, అజిలా మొక్కతో. మొక్కలకు ఫీలింగ్స్ వుంటాయి నిన్న కోప్పడ్డాను. ఇంకా పూలుపుయ్యవేం ఖర్మ" అని.

తర్వాత చదివాను. ఆదరణగా మాట్లాడితే అవి పూత పడతాయని. కనక క్షమాపణ చెప్పాను.... అంతే"అంది పుష్పలత నవ్వుతూ. —"వజ్రం"

ఆ యువతి కూడా సూట్‌కేసు పట్టుకొని లేచింది హడావిడిగా. తీరా దగ్గర కొచ్చేటప్పుటికి అది కారెంది. యువకుడు ఆశ్చర్యపోయాడు అతని వెనుకే సూట్‌కేస్ పట్టుకొని నిలబడి వుందాయువతి "డామిట్! గంటయినా ఒక్కబస్సూ అయిపులేదు" అన్నాడతడు ఆమెవైపు చూస్తూ. దీర్ఘంగా శ్వాస విడిచి వెనుదిరిగిందామె,

"మీరెందాకా వెళ్ళాలి" వుండబట్టలేక అడిగాడు చిన్నగా ఆమెను అనుసరించుతూ "హైదరాబాదు" నీరసంగా చెప్పిందామె. "నేనూ అక్కడికే రేపొద్దున అక్కడ లేకపోతే, నా జీవితమే తారుమారవుతుంది–" స్వగతంలా అన్నాడు- ఆమె ఒకసారి వెనుదిరిగి అతని వెపు చూచింది- అతడక్కడే ఆగిపోయాడు- "చిత్రంగా వుంది! నాదీ అలాంటి పరిస్థితే; రేపు ఉదయం హైదరాబాద్ చేరుకోలేకపోతే; నా నిండు జీవితం మోడువారుతుంది- శూన్యంలోకి చూస్తు చెప్పిందామె- అతడామె వంక కుతూహలంగా చూచాడు ఆమె గురించి తెలుసుకోవాలనిపించింది. అయినా నాకెందుకన్నట్లు వుండిపోయాడు- ఇద్దరూ; బస్సుదగ్గర కొచ్చారు- ఆ యువతి బస్సులో ఎక్కకుండా కొద్ది దూరంలో ఒక బండ మీద కూర్చున్నది ఆమెను చూస్తున్న కొద్దీ అతనిలోని కుతూహలం ఎక్కువయింది. ఆమెకు దగ్గరగా వచ్చి నిలబడ్డాడు- "బస్సుఎప్పుడొస్తుందో; అసలు తెల్లారే వరకూ వస్తుందో లేదో తెలియదు- మీ గురించి వినాలని వుంది- చెప్పండి కాస్త టైంపాస్ అయినట్టూ వుంటుంది" ఆ అమ్మాయి తీక్షణంగా అతడివైపు చూసింది "సారీ! వేరే వుద్దేశ్యం ఏమీలేదు. మీరూ నేనూ ఒకేబాటలో నడుస్తున్నట్లుగా వుంది- మావాళ్ళు నా కిష్టంలేని పెళ్ళి చేయాలని చూశారు, నా జీవిత భాగస్వామినిదివరకే నిర్ణయించుకున్నాను, రేపు వాళ్ళ వాళ్ళతో మాట్లాడతానని వాగ్దానం చేశాను, రేపు నేనెళ్ళలేకపోతే ఈ జీవితాని కర్థముండదు, వాళ్ళ నాన్నగారు రేపు ఆ అమ్మాయికి వేరే సంబంధం ఖాయం చేయబోతున్నారట నా ఆత్రం అంతా అందుకే మీరింతకుముందు అన్నమాట గుర్తుకొచ్చింది. మీరు నాలాంటి పరిస్థితిలోనేమైనా వున్నారా? అని" ఆమెవైపు నిశితంగా చూస్తూ అన్నాడు. ఆమె ఒకసారి అతనివైపుచూచి, చిన్నగా దరహాసం చేసింది." మీ గెస్సింగ్ కరక్టే! నా ఇష్టానికి వ్యతిరేకంగా మా వాళ్ళు పెళ్ళి చూపులు ఏర్పాటు చేశారు, నా జీవిత భాగస్వామి కొరకు ఇల్లు వదలి పెట్టి వచ్చేశాను, టెలిగ్రాం కూడా ఇచ్చాను రేపు వస్తున్నట్లుగా ఇప్పుడిదేమో ఇలాజగింది. బరువుగా నిట్టూర్చిందామె "అంటే! అతను మీకు ముందే తెలుసునన్నమాట?" అవును నేనూ అతను స్కూల్‌ఫైనల్ వరకు కలసి చదువుకున్నాం ఒకరికొకరం అర్థంచేసుకున్నాం. అతడు హైదరాబాదు బ్యాంకులో పనిచేస్తున్నాడు.

"గుడ్! మంచిపనిచేశారు. ఇష్టంలేనిపెళ్ళి చేసుకొని, జీవితమంతా నరకమనుభవించే కంటే, మన బ్రతుకుమనమే సరిదిద్దుకోవటం న్యాయం, కానీ, ఇది మన పెద్దలకు పట్టదు, వారి పట్టుదలలే వారికి ముఖ్యం" అని ఒక చిన్న వుపన్యాసంఇచ్చాడు, తన విషయం గుర్తొచ్చి. ఆమె అతనివైపు అభిమానంగా చూసి, థ్యాంక్స్' అన్నది. ఇంతలోదూరంగా లైట్ల వెలుగు కనిపించి రోడ్డుమీదకొచ్చారు. "హైద్రాబాద్" అన్న బోర్డు కనిపించగానే, ప్రాణంలేచొచ్చినట్లయిందివారికి. కండక్టరూ, మిగతావారు కూడా అక్కడకు చేరుకున్నారు. బస్సు ఆగగానే, అందరూ బిలబిలా లోపలకు దూరారు. పరిస్థితినర్థంచేసుకొన్నట్టుంది. మారుమాట్లాడక డోరు వేశాడు, కండక్టరు.

బస్సు హైద్రాబాద్ చేరేప్పటికి ఏడయింది వుదయం. చలి ఇంకా తగ్గనేలేదు ఆటోను మాట్లాడుతున్న యువకునికి, దూరంగా గేటు వద్ద నిలుచొని, వచ్చేపోయేవారిని పరికించి చూస్తున్న ఆ యువతి కన్పించింది. అతడామె

వద్దకు నడిచాడు. "గుడ్‌మార్నింగ్ మెన్! ఆయనరాలేదా!" అన్న పిలుపువిని ఇటుచూచి, రాలేదన్నట్లు తలవూపింది, ఇంటి అడ్రస్ చెప్పండి, ఆటోను మాట్లాడతాను!" అన్న దానికి ముఖంమాడ్చుకొని, ఆఫీసు అడ్రస్ వుంది రానీ..." నాన్చింది.

"సరే! ఈ వూర్లో మీ బంధువులెవరైనా వున్నారా?" అన్నదానికి ఎవరూ లేరన్నట్లు తలవూపింది.

"అయితే! గట్టిచిక్కేనే?" అని కాసేపు ఆలోచించి, ఆమె వైపు తిరిగి, ఒకపని చేయండి, అని ఆమెవైపుచూస్తూ ఆగి పోయాడు. నాకు తెలుసు నీ వూహ అన్న ట్లుంది ఆమె చూపు.

"మీరు మరోలాఅర్ధంచేసుకోకపోతే, ఒక టండి క్వెస్టు. నేను ఇక్కడే పనిచేస్తున్నాను. ఇక్కడనాకొక ఇల్లువుంది. ఆఫీసుటైంపదిన్నర అందాక మీరు ఇక్కడేవుండి, ఎవరికైనా అను మానం రాకపోదు. అందాక మా ఇంట్లోవుండి ఆఫీసుటైంలో అతన్ని కలవడంమంచిది." అన్న అతని ఆలోచన మంచిదిగానే తోచిం దామెకు. ఈ మాత్రం కూడా ఆసరాలేకపోతే, ఈ సిటీలో అడ్డు [illegible] తప్పదు." మౌనంగా అతన్ననుసరించింది."

ఆ [illegible] అతని ప్రక్క [illegible] వచ్చేసిగ్గేసిందామెకు అయినా. తప్పదు.

"అరే మోహన్‌సాబ్ హైరే! [illegible] మేంసాబ్ ఆయా! అన్న రిబెండర్ మాట లకు కాస్త విసుపోయి ప్రక్కగా నిలుచుం దామె. మేంసాబ్ అన్న మాట పనిచేసినట్లుంది. లోపలి నుండి బూట్లు టకటకలాడించుకుంటూ ఒక వ్యక్తి ఆమెదగ్గరకొచ్చాడు "మోహన్‌గారి కోసంవచ్చింది మీరేనా?" అన్న దానికి అవు నని తలవూపిందామె.

"నేనతని ఫ్రెండ్‌నలేండి! అతనికి మ్యా రేజి సెటిల్ అయింది, సెలవుపెట్టివెళ్ళాడు. మ్యారేజి ఇన్విటేషన్లు నా దగ్గరకొన్నున్నాయి. అందరికీ ఇవ్వమని," అని చెప్పి, అటెం

# వృత్తి!

ఎవర్నున్నా అడుగు
రాత్రి పగలూ నా గదిలో
లైటు వేసేవుంటుంది—
వరండాలో పిల్లినడుగు
చెట్టుమీద పిట్టనడుగు
నేనెప్పుడూ—
ఆలోచన చేస్తూనే వుంటా
నేనెప్పుడూ—
ఎత్తులు ఎరవేడుతూనే
వుంటా
నిశ్శబ్దపు చీకటి పొడ
నాకు గిట్టదే—
నివురిని వూదేసే వృత్తి
నాది గాబట్టి!

— కె. శివారెడ్డి

డర్ నుపిలిచి, నా టేబుల్ సొరుగులో, ఇన్వి టేషన్లువున్నయి పత్రా మని పురమాయిం చాడు.

అలాగే ఒదిగినిలబడివున్న అమెను చూసి "కూర్చోండి" అని రిసెప్షన్‌లో కుర్చీచూపిం చాడు. ఆమెకు తల తిరిగిపోతున్నది. తనకు తెలియకుండా పెండ్లిసెటిల్అయిందా! ఇంత మోసమా! వుత్తరాల్లో ఎంత ప్రేమ ఒలక బోశాడు. అంతా దగా! మోసం. ఆమె పళ్ళు కొరికింది. ఇంతలో అతని స్నేహితుడు, ఒక ఇన్విటేషన్ అమెకందించిపోయాడు. ఆపత్రిక చూసి ఆమెకోపం ద్విగుణీకృతమయింది. ఎవరో 'రమ'ట, విశాఖపట్నంజిల్లాలో ఒక పల్లెటూరి కరణంగారి సంబంధం. ఛీ! ఛీ! ఒక్కసారి ఛీత్కారంచేసింది. ఇతన్ని నమ్ము కొని, అందరినీ ఒదిలిపెట్టిరావడం తనదేతప్పు ఎంతోనయం. తను కాలుజారలేదు అక్కడ వుండ లేకపోయింది.

వాడిపోయిన ముఖంతో తిరిగొచ్చినామెను చూసి ఆశ్చర్యపోయాడతడు. "హలోమేడమ్! వాట్ ఈస్ ది గుడ్ న్యూస్!" అన్నదానికి విసురుగా లోపలకొచ్చి, బ్యాగ్‌ను ప్రక్కన పడేసి కుర్చీలో కూలబడ్డది. అతనికామెచేష్టలు ఏమీ అర్థంకాలేదు.

"అతడు ఆఫీసులో కనుపించాడా?"అన్న దానికి ఏ ముఖంపెట్టుకొని కనిపిస్తాడు, అందు కే ముఖం దాటేశాడు, రోగ్ ఇడియట్, స్కౌండ్రల్...పళ్ళుకొరుకుతూ అన్నది.

"అంటే..." నాన్చాడతడు.

"ఏముంది! మీ మొగజాతికి అలవాటేగా, ఒకర్ని ప్రేమించడం, మరొకర్ని పెళ్ళిచేసు కోవడం"

"అంటే అతను, వేరేపెళ్ళిచేసుకున్నాడా?"

"లేదు. ఇహమీదట చేసుకుంటాడు."

"ఆ! అన్యాయం...ఏదో అనబోయాడు, ఆవేశంలో,

"నా మంచికేజరిగింది, త్వరలోనే మేల్కొ న్నాను, ఒక రోగికి భార్యకాలేదు." కూజా లోంచి మంచినీళ్ళు ఒంచుకొని త్రాగి, గుం డెలనిండా పూపిరిపీల్చింది. అంతలో గుర్తొ చ్చినదానిలా" అవునూ! మీకేసుఏమయింది. ఆ అమ్మాయి ఫాదర్‌తోమాట్లాడారా?" కుతూ హలంగా అడిగింది, అప్పుడేస్నానంచేసి నట్లుంది, తెల్ల టివంటిమీద సబ్బును తగిలింకొ పరిమళాన్ని వెదజల్లుతున్నది. కడిగినముత్యం లావున్న అతనివైపే చూస్తూ అడిగింది.

ఆమె ప్రశ్నవినగానే. అతని ముఖం విల విలాబోయింది. డర్టీరోగ్స్, మనీమైండెడ్, అంటూ తిట్టడంమొదలుపెట్టాడు. ఇతనికేమైం దన్నట్లు చూసింది.

"ఆ కుక్కకు ఐఏయస్‌గాడుకావాలట ఛ! వాళ్ళకు నీతిలేదు!"

"ఆ అమ్మాయి ఏమంది?"

"ఏమంటుంది, తండ్రిచాటుబిడ్డ! అసలు వాడికిబుద్ధుండాలిగానీ!"

"బాగుంది! ఆ అమ్మాయి వుద్దేశ్యంకను క్కోండి" రిజిష్టర్‌మ్యారేజ్ చేసుకోండి వాళ్ళ నాన్నతోపనేంటి"

ఆమెవంక ఆశ్చర్యంగాచూశాడతడు. విశా లమైననుదురు, కొటేరుముక్కు, సునుదేలిన గడ్డం, సన్నటి మెడ, వంకీలుతిరిగిన ముంగు రులు, కమలాల్లాంటి కళ్ళు, నున్నటిచెక్కిళ్ళు, ఒక్కక్షణం రెప్పవేయకుండా ఆమెనే చూస్తుండిపోయాడు, అంతలోతేరుకుని. అంత ధైర్యం ఆ పిరికిసన్నాసికుండే ఇంకేం. తన డాడీ ఇష్టమే, తనిష్టమట. ఛఛ బుద్ధినెరక అలగాజనం వెంటబడ్డాను. బాగా బుద్ధొచ్చింది. అతడు కోపంగా చెంపలువేసుకున్నాడు. అతని అమాయకత్వానికామెకునవ్వొచ్చింది. అంతలో తేరుకుని, "నేనువస్తానండీ! సమయానికి సహా యంచేసినందుకు, చాలా థ్యాంక్స్!" అంటూ లేవబోయింది "ఏమిటీ! ఇప్పుడు మీరెక్కడికి వెళ్తున్నారు" అన్నదానికి, ఇంకెక్కడికి. మా

పూరికి. చెప్పాచెయ్యకుండావచ్చినందుకు క్షమార్పణ చెప్పుకోడానికి అంతే! మీవాళ్ళు నిరపరచిన సంబంధమే చేసుకుంటారా?" ఏదురుప్రశ్న వేశాడతడు "ఖచ్చితంగా! అంటూ అతనికి మరొక్కసారి ధ్యాంక్సుచెప్పి బయట పడింది. అతడు దిగ్భ్రమగా ఆమె వెళ్ళినవంకే చూస్తూవుండిపోయాడు.

పెళ్ళిబాజాలు ఘనంగావినిపిస్తున్నాయి. పెండ్లిజనంతో పందిరి కటకటలాడిపోతుంది ఎటు వైపుచూసినా ఆనందం, వుత్సాహం వెల్లివిరిస్తున్నది మల్లె, జాజులు, అత్తరు, సెంటు, సాంబ్రాణి తమ తమ సువాసనలను పోటీగా వెదజల్లుతున్నాయి సన్నాయి, తారాస్థాయి నందుకుంది బాజాలు అధికమయ్యాయి. పురోహితుడు మాంగల్యధారణ సమయమయిందని తొందరపెట్టసాగాడు. పెళ్ళి పెద్దలుతడబడుతున్నారు. యువతీయువకులు తబ్బిబ్బవుతున్నారు అంత సందడిలో పెళ్ళికూతురుకొక వింతకోరిక కలిగింది గంగిరెద్దులా తలవంచుకొని కూర్చున్నామెధైర్యంగా తలఎత్తింది ఆదేసమయంలో పెండ్లికుమారుడు కూడా కొంటెగా అటు చూచాడు. ఒక్కసారి ఇద్దరూ ఆశ్చర్యపోయారు అంతలోనే, తప్పుచేసిన వారిలా ఇద్దరూ తలలు దించుకున్నారు ఇంతలో పెండ్లి పెద్దల హడావుడితో పెండ్లిజరిగిపోయింది. నూతన వధూవరుల గుండెలనిండా సంతృప్తి నిండుకుంది

*


Phone : 766

**RAMAKRISHNA WINE CENTRE**

Dealers In Quality Liquors

*Rangreejpet : RAJAHMUNDRY*

Branch Office-1
Innis pet, Phone : 2276,

Branch Office-2
Near : Gokavaram Bus Stand, Phone : 1187